ప్రజాశక్తి

శనివారం 11 జనవరి 2025

ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఒ. ఆనంద్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు గురించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పెరేడ్ గ్రౌండ్స్ భద్రత కు ప్రాధాన్యమిచ్చి పోలీస్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే శకటాలను అందంగా , విజ్ఞానదాయకంగా తయారుచేసి ప్రదర్శించా లన్నారు. పోలీస్, సాయుధ దళాలు, ఎన్ సి సి సంయుక్తంగా కషి చేసి కవాతు ప్రదర్శనలివ్వాలని కోరారు. సమావేశంలో కమిషనర్ సూర్య తేజ, డిఆర్ఓ ఉదయ భాస్కర్ రావు, ఆర్డిఒ అనూష, బాలాజీ రావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు క్యూ..!

- భారీగా పెట్టుబడులు రాక
- ఉద్యోగ, ఉపాధికి ఊతం
- సిఎం ప్రత్యేక దృష్టి

ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు క్యూ కడుతున్నాయి..నూతన ప్రభుత్వం నూతన ఇండ్రస్టియల్ పాలసీలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహాలు ప్రకటించింది. ఎప్పుడో ఇఫ్కో కిసాన్ సెజ్ కోసం తీసుకున్న భూములకు ఇప్పుడు మోక్షం కనిపిస్తోంది. ఇక్కడ ఉన్న 2700 ఎకరాల్లో వివిధ రకాల పరిశ్రమల ఏర్పాటు కోసం ముందుకు వస్తున్నారు. . యుకెకు చెందిన ఎస్. రామ్..ఎం రామ్ కంపెనీ ఇక్కడ సెమీ కండక్టర్ మ్యానిఫ్యాచరింగ్ యూనిట్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నట్లు తెలిసింది. ఈ సంస్థ ప్రతినిధులు శుక్రవారం ఇఫ్కో సెజ్‌లోని భూములను పరిశీలించారు. ఇది కార్యరూపం దాల్చితే నెల్లూరు జిల్లా ముఖ చిత్రమే మారిపోతు ంది. ఇవి కాకుండా అనేక రకాల పరిశ్రమల ఏర్పాటు కోసం చర్చలు సాగుతున్నట్లు సమాచారం. మొత్తం పరిశ్రమలు అందుబాటులోకి వస్తే భారీగా ఉద్యోగాలు, ఉపాధి కలుగుతోంది..

కిసాన్‌సెజ్‌లో యుకె. కంపెనీ ప్రతినిధుల పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఇఫ్కో కిసాన్‌సెజ్‌లో పరిశ్రమ ఏర్పాటు ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి. ఎన్నో ఏళ్ల కృషి తుదిదశకు చేరుకుంది. 30 సంవత్సరాల క్రితం ఇక్కడ ఇఫ్కో ఎరువుల ఫ్యాక్టరీ ప్రభుత్వం, రైతుల నుంచి 2776 ఎకరాలు స్వీకరించారు. అటు తరువాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక దీనిని కిసాన్ సెజ్‌గా మార్పు చేశారు. వ్యవసాయం ఆధారిత పరిశ్రమల వస్తాయని ప్రకటించారు.ఇప్పుడు జాతీయ రహదారి పక్కనే ఉండడం, రైల్వే లైను, కృష్ణపట్నం, రామా యపట్నం పోర్టులు సమీపంలో ఉండడం, దగదర్తి వద్ద విమానాశ్రయ నిర్మాణాలు కిసాన్ సెజ్‌కు కలిసి వచ్చే అంశాలుగా ముందుకొచ్చాయి. ఇక్కడ కిసాన్‌సెజ్ కార్యాలయం ఏర్పాటు చేసిన నిరంతరం పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తుంది. నూతన కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవడంతో అడుగులు ముందుకు పడుతున్నాయి. ఇటీవల రామా యపట్నం పోర్టు వద్ద బిపిసిఎల్ పరిశ్రమల రూ.95 వేల కోట్లతో నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇక్కడే సోలార్ ప్రాజెక్టులు వస్తున్నాయి. నెల్లూరు - కావలి మధ్యలోని కిసాన్ సెజ్‌ను ఉపయోగించుకుంటే పారిశ్రామి కంగా జిల్లాలో మరో ముందడుగు వేస్తుంది. 2004 తరువాత పారిశ్రామిక ప్రగతి అని హడావుడి చేసినా ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచు కోలేదు. అన్ని వచ్చినట్లే వచ్చి వెళ్లిపోయాయి. ఇప్పుడు మరోసారి పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి...

కిసాన్ సెజ్‌కు పరిశ్రమలు క్యూ..!

కొడవలూరు మండలంలోని ఇఫ్కో కిసాన్‌సెజ్‌లకు మంచిరోజులు వచ్చేలా కనిపిస్తున్నాయి. అనేక కంపెనీలు ఎంఒ యులు కుదుర్చుకోడానికి సిద్ధమవు తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమికంగా భూములు పరిశీలించారు. ఇప్ప టికే గమేశా 150 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కోకో కోలా కంపెనీ తొలిదశలో 100 ఎకరాల్లో ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. మరో 50 ఎకరాలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. అందుకు సంబందించి ఏర్పాట్లు చకచక సాగుతున్నాయని సమాచారం. కిసాన్‌సెజ్‌లో విద్యుత్ కోసం 30 ఎకరాలు కేటాయించారు. ఇక్కడ ఫవర్ సబ్ స్టేషన్ కోసం రిజ్వర్ చేశారు.లోహం క్లిన్ టెక్ ఢిల్లీ కంపెనీ లిథియం ఐయాన్ బ్యాటరీ మ్యాన్ ఫ్యాచరింగ్ యూనిట్ కోసం తొలి దశలో 100 ఎకరాల్లో రూ.1650 కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మరో ఏడాదిలో 100 ఎకరాల్లో రూ. 500 కోట్లతో విస్తరించనుంది. ఇందుకు సంబంధించి భూములను పరిశీలిం చారు. ఇది ముందుకు వస్తే ఐదు వందల మందికి ఉద్యోగాలు, మరో వెయ్యి మందికి ఉపాధి కలుగుతోంది. బయో హితనాల్ ప్రొడక్షన్ ప్లాంట్ దీనిని 30 ఎకరాల్లో రూ.400 కోట్లతో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్స్ కోసం ఎంఎస్ఎంఇ మంత్రులు చర్యలు జరిపినట్లు తెలిసింది. 100 ఎకరాల్లో రైస్ క్లస్టర్స్ కింద రైసు మిల్లులు ఏర్పాటు కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలు ముందుకు సాగుతు న్నాయి. ఇవి వస్తే కిసాన్ సెజ్ రూపు రేఖలే మారిపోతాయిని తెలుస్తోంది..

2.5 కోట్లతో భారీ పరిశ్రమ వచ్చేనా..!

యుకెకి చెందిన ఎస్.రామ్, ఎం.రామ్ కంపెనీ 2.5 లక్షల కోట్లతో కిసాన్ సెజ్‌లో సెమీ కండక్టర్ మ్యాని ఫ్యాచ్చిఒగ్ యూనిట్ ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. ఇంత పెద్ద మొత్తంలో కంపెనీ పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలు పట్ల కొంత అనుమా నాలున్నాయి. లండన్ స్టాక్ ఎక్సెంజ్ నుండి పెట్టుబడులు వస్తాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా కదిలితేనే సాధ్యం అవుతోంది. ఇటీవల ఈ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసినట్లు తెలిసింది. అందుకు ఆయన సాను కూలంగా చర్చిం చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆ కంపెనీ ప్రతినిధి ఎన్‌విఆర్ సురేష్ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) కిసాన్‌సెజ్‌ను పరిశీలించారు. అక్కడ భూములు, ఇతర సదుపాయాలు గురించి ఆరా తీశారు. కిసాన్‌సెజ్ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఇంత భారీ ప్రాజెక్టు వస్తే నెల్లూరు జిల్లా రూపు రేఖలే మారిపోతాయి. అందుకోసం తొలి అడుగులు పడినట్లు తెలిసింది. ఏం జరుగుతుందో చూడాలి...

కోడి పందెం స్థావరంపై దాడి

ప్రజాశక్తి-సైదాపురం: మండల పరిధిలోని తూర్పు పూండ్ల గ్రామంలో శుక్రవారం కోడి పందేలను నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ క్రాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. 12మంది కోడి పందెం రాయుళ్లతో పాటు, ఒక కోడి పుంజును, తొమ్మిది వేల ఒక వంద రూపాయల నగదును, స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు.

సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో బాలల రక్షణ, ఆధరణ కోసం నిర్వహిస్తున్న ప్రభుత్వ లేదా స్వచ్ఛంద సంస్థలు బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహణకు రిజిస్ట్రేషన్ విధిగా చేసుకోవడం తప్పనిసరని జిల్లా ప్రొబేషన్ అధికారి బి.జి.కె కాశీమ్‌దొర,జిల్లా బాలల రక్షణ అధికారి బి. సురేష్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ కె. లక్ష్మి దేవి, విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని 7 చిల్డ్రన్స్ హోమ్ ను జిల్లా బాలల రక్షణ తనిఖీ బృందం అధికారులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా బాలల రక్షణ అధికారి బి. సురేష్ మాట్లాడుతూ, బాలల న్యాయ చట్టం సెక్షన్ 41 ప్రకారం రిజిస్ట్రేషన్ తప్పకుండా బాలల రక్షణ కేంద్రాల నిర్వహణకు చేసుకోవాలన్నారు. జిల్లా బాలల రక్షిత గృహల తనిఖీ బృందం 7చిల్డ్రన్స్ హోమ్ ను సందర్శించి నిర్వహణా విధానాన్ని, రికార్డుల నిర్వహణ, పిల్లలకు మౌలిక వసతుల కల్పన మొదలగు అంశాలను పరిశీలిం చారు. కార్యక్రమంలో అధికారులు సుమలత ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్స్టిట్యూషనల్ కేర్),సమతా ప్రొటెక్షన్ ఆఫీసర్ (నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్), మంజుల లీగల్ కమ్ ప్రొబేషన ఆఫీసర్ పాల్గొన్నారు.



మాట్లడుతున్న అధికారి

రుణాలు మంజూరు

ప్రజాశక్తి-సైదాపురం: మండలంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాధి కల్పించే నిమిత్తం బీసీ సంక్షేమ శాఖ, ఇతర కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీపై రుణాలను మంజూరు చేస్తున్నట్లు ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ శుక్రవారం తెలిపారు మండలంలోని బిసి కార్పొరేషన్ ద్వారా 30 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా నలుగురు,ఈ బీసీ కమ్మ ముగ్గురు, రెడ్డి ముగ్గురు, బ్రాహ్మణులు ఇద్దరూ, ఆర్యవైశ్య ఒక్కరికి చొప్పున మొత్తం 43 మందికి రుణాలు మంజూరు చేయనున్నామని తెలిపారు.

మోడీ కార్పొరేట్స్‌కు దోచిపెడుతున్నారు..

కార్మికులకు ఎర్రజెండా అండగా నిలవాలి
సిఐటియు ఆల్ ఇండియా నాయకులు నరేంద్రరావు

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వర్గాన్ని దెబ్బతీసేవిధంగా వ్యవహరిస్తూ కార్పొరేట్ వర్గాభివృద్ధికి సహకరిస్తున్నారని, ఈ నేపథ్యంలో కార్మిక వర్గానికి అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ ఆ వర్గానికి విముక్తి కలిగించేది ఒక్క 'ఎర్ర జెండా' మాత్రమే అని సిఐటియు ఆల్ ఇండియా నాయకులు నరేంద్రరావు అన్నారు.శుక్రవారం నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల నిర్వహణ సందర్భాన్ని పురస్కరించుకొని 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు-కార్మిక వర్గం కర్తవ్యాలు' అన్న అంశంపై సెమినార్ ను నిర్వహించారు. ఈ సెమినార్‌కు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహిం చారు. ముందుగా ఈ సెమినార్‌కు ముఖ్య వక్తగా హాజరైన సిఐటియు ఆల్ ఇండియా నాయకులు నరేంద్రరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతుందన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ శక్తుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తుందన్నారు. కోవిడ్ సమయంలో వలస కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఒకొక్క వలస కార్మిక కుటుంబానికి రూ.15 వేలు నగదు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. దానికి ససేమిరా అంగీకరించక పోగా కార్పొరేట్ సంస్థలు నష్టాల బాటపట్టాయని వాటిని ప్రోత్సహిం చేందుకు రాయితీలను కల్పించిం దన్నారు.కార్మికులు, ట్రేడ్ యూనియన్లు, అనేక మంది తమ సమస్యల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నారన్నారు. పోరాటాలు చేసే వారిలో ప్రముఖంగా ఆటో, అంగన్‌వాడీ, ఆశా, బీడి, మున్సిపాలిటీ, రైతులు, వ్యవసాయ రంగాలకు చెందిన వారు సైతం ఉన్నారన్నారు.వారి జీవితాలను బాగుచేసుకొనేందుకు పోరాటాలు చేస్తుంటే పోలీసులు, ప్రభుత్వాలు వీరిని అణిచి వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.వీరందరికీ తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ దోపిడీ లేని రాజ్యం రావాలన్నదే సిఐటియు ప్రధాన లక్ష్యమన్నారు. నిజాయతీకి, త్యాగాలకు మారుపేరు కమ్యూ నిస్టు లన్నారు. జిల్లా ఉద్యమాలకు పురిటి గడ్డ అని, ఈ జిల్లా నుంచి ఎన్నో ఉద్యమాలు , పోరాటాలు పుట్టుకొ చ్చాయన్నారు. 1978లో జిల్లాలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరిగాయని తెలి పారు. ఈ మహాసభలు జరిగిన మరుసటి ఏడాది నుంచి ఉద్యమాలు, పోరా టాలు, భూ పోరాటాలు ,చోటు విజయవం తంగా పూర్తి చేసి సందర్భాలను గుర్తు చేశారు. నెల్లూరులో కూడా థర్మల్ విద్యుత్తు(దామోదరం సంజీవయ్య) ప్రయివేటుపరం కాకుండా సంవత్సరం రోజులు ఆందోళన చేసి కాపాడు కున్నా మన్నారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలిపోవడానికి వ్యతిరేకంగా గతంలో పోరాటం చేసిన నాయకులు దానిని తిరిగి సాధించుకునే వరకు పోరాటాలకు మద్దతుని వ్వాలని అన్నారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నగరంలోని అనీల్ గార్డెన్స్‌లో ఈ మహాసభలు జరుగుతాయని, ముగింపు రోజు ఫిబ్రవరి మూడవ తేది నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ మహా సభకు సిపిఎం శ్రేణులు తమ కుటుంబ సభ్యు లతో కలిసి హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సెమినార్‌లో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, గోగుల శ్రీనివాసులు, ఎస్కె రెహనా బేగం, జిల్లా కమిటీ సభ్యులు జి. నాగేశ్వరరావు, అల్లాడి గోపాల్, డి.అన్నపూర్ణమ్మ, కె. పెంచల నరసయ్య, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిఐటియు కార్యదర్శి కె. సురేష్, కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విఎస్‌యుపై అభియోగాలు అసత్యం

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యు) పై ఇటీవల కాలంలో లేవనెత్తబడిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. శుక్రవారం ఉపకులపతి ప్రొఫెసర్ విజయభాస్కర్‌రావు మాట్లాడారు. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల్లో ఫలితాలను సకాలంలో అందిస్తున్నాం. ఎప్పుడైనా కొంత జాప్యం జరిగినప్పటికీ, అవి ఏ విద్యా సంస్థలోనైనా సహజమని, అవి వ్యవస్థాకృత మైన తప్పిదాలుగా చిత్రీకరించడం తగదని వ్యాఖ్యానించారు. పరీక్షల విభాగం తగిన సమయానుకూలతతో పని చేస్తోందని, ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. "పరీక్షల ఫలితాలను రెండుసార్లు విడుదల చేశారన్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు. కొన్ని ఫలితాల్లో జరిగిన సాంకేతిక సమస్యల వల్ల చిన్న సవరణలు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఫలితాలను ప్రభావితం చేయలేదని గమనించాలని కోరారు.ఇది సాంకేతిక సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశం మాత్రమే," అని తెలిపారు.పరీక్షల నిర్వహణలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన వారిపై ప్రత్యేక కమిటీ ద్వారా దర్యాప్తు జరుపుతున్నామని, ఎవరైనా తప్పు చేసినట్లుగా నిర్ధారణకు వస్తే, వారికి యూనివర్సిటీ రూల్స్ ప్రకారం తగిన శిక్షలు తప్పవని విశ్వవిద్యాలయం స్పష్టం చేసిందని తెలిపారు. "మాల్ ప్రాక్టీస్‌ను సహించేది లేదని, న్యాయబద్ధమైన విద్యా విధానాలను పాటించడంలో విశ్వవిద్యాలయం సంపూర్ణ నిబద్ధతతో ఉందన్నారు. విద్యార్థుల ఫలితాల జాప్యం, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేయకుండా అన్ని చర్యలు తీసుకుం టున్నామని అధికారులు హామీ ఇచ్చారు.వారి భవిష్యత్తు పట్ల విశ్వవిద్యాలయం అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తుందన్నారు. ప్రతి సమస్యకు సమర్థ పరిష్కారం అందించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని తెలిపారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం న్యాయబద్ధతతో విద్యార్థుల సమస్యలను పరిష్కరిం చేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ విశ్వవిద్యాలయం ప్రతిష్టకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపకులపతి విజయభాస్కర్‌రావు

ప్రయివేటు బస్సులు నడిపేందుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంతో పాటు జిల్లాలోని ఇతర పట్టణాల్లో ప్రయివేటు బస్సులు నడిపేందుకు ఆసక్తి కలిగిన వారు ముందుకు వస్తే వెంటనే అనుమతులిస్తామని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రాంతీయ రవాణా ఆథారిటీ సమావేశం నిర్వహించారు. నెల్లూరు నగరంలో ఇప్పటికే పర్మిట్ ఉన్నటువంటి రూట్లు, నూతన రూట్లలో సిటీ బస్సులు తిప్పుకునేందుకు ప్రవేటు ఆపరేటర్లకు అనుమతి కోసం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ప్రభుత్వ ప్రజా రవాణా శాఖ (ఆర్ టి సి) లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేసి అనుమతి మంజూరు చేయాలని సూచించారు. నెల్లూరు నగరం తో పాటు రూరల్ పరిధిలో ప్రతిపాదించిన ఇప్పటికే అనుమతి ఉన్న 7 రూట్లలో, నూతనంగా అనుమతి కోరియున్న 7 రూట్లలో ప్రవేటు బస్ సర్వీసులు తిప్పుకునేందుకు దరఖాస్తులను జిల్లా కమిటీ ఆమోదిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సమావేశంలో ఉప రవాణా కమిషనర్ చందర్, ఆర్ టి ఒ సిరి చందన, జిల్లా ప్రజా రవాణా అధికారి మురళీ బాబు, పలువురు రవాణా, ప్రజా రవాణా శాఖల అధికారులు, దరఖాస్తు చేసుకున్న ప్రవేట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: కృష్ణపట్నం పోర్టులోని అదాని వరల్డ్ స్కూల్‌లో ముంద స్తు సంక్రాంతి వేడుకలు ఆనందం, సంప్రదాయం సాంస్కృతిక వైభవంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులను అలంకరించి, పం డుగ గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించారు. ప్రేక్షకులను తమ ఉత్సాహం, సృజనాత్మకతతో మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా అదాని కృష్ణప ట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈఓ జగదీ ష్ పటేల్, ప్రత్యేక అతిథిగా జి. వేణుగోపాల్ హాజరయ్యారు.సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్, కార్పొరేట్ వ్య వహారాల అధిపతి కె. మృత్యుంజయ రామ్, భద్రతా అ ధిపతి మేజర్ వెంకటేష్ భా స్కర్, విశిష్ట అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శోభా మిశ్రా, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడు కోవడంలో ప్రోత్సహించడంలో సంక్రాంతి వంటి పండు గ ల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ వేడుకలు భారత సంప్రదాయాలు, ఆధ్యాత్మికత, కుటుంబ బంధాలను ప్రతిబింబిస్తాయనిహైలైట్ చేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదిన ప్రాముఖ్యతలను వివరిం చారు.

అదాని స్కూల్లో

ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక పామూరు రోడ్‌లోని బిఆర్ ఆక్స్‌ఫోర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలంకరణతో అలరిం చారు. భోగి పండ్లు పోశారు. ఈ సందర్భంగా బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ.. సంక్రాంతి అంటేనే భోగ భాగ్యాలతో,సిరి సంపదలతో.. ప్రతి ఇల్లు కళకళలాడుతూ ఉండే పండుగని అన్నారు. ఈ పండుగను మీ కుటుంబ సభ్యులతో హాయిగా జరుపుకోవాలని ముందస్తుగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లా డుతూ.. మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను భవితకు తెలియజేయడం ఈ సంక్రాంతి సంబరాల ముఖ్యోద్దేశమని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు, స్కూల్ డీన్, ప్రిన్సిపల్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరులో

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను శుక్రవారం నిర్వహించారు. సంబరాల్లో ముఖ్య అతిధిలుగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ సూర్య తేజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని రకాల సంప్రదాయక ఏర్పాట్లతో నగర పాలక సంస్థ ప్రాంగణంలో సంక్రాంతి వైభవం ఉట్టిపడుతోందన్నారు. ముఖ్యంగా భవిష్యత్ తరాల వారికి మన సంస్కతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, మన పండుగలు గుర్తుండేలా ప్రతి ఏటా నగరపాలక సంస్థ కార్యాలయంలో అద్భుతమైన అలంకరణలను ఏర్పాటుచేసి, పండుగను అత్యంత శోభితంగా అధికారులు, సిబ్బంది అందరితో కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. మన పిల్లలకు సంక్రాంతి భోగి కనుమ పండుగల విశిష్టతను తెలియజేసి పండుగలో భాగమైన భోగి మంటలు, గొబ్బెమ్మలకు పూజలు, కోలాట ప్రదర్శనలు, రంగవల్లుల అలంకరణలు, హరిదాసు వేషధారణ, సాంప్రదాయ దుస్తులు వంటి వాటిని పరిచయం చేస్తూ తర్వాతి తరాలకు పండుగను తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మేయర్ వెల్లడించారు. సంబరాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, గంగిరెద్దుల నత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యాలయ ప్రాంగణంలో భోగిమంటలను మేయర్ కమిషనర్ వెలిగించారు. డిజే పాటలకు సిబ్బంది చేసిన నత్యాల్లో మేయర్, కమిషనర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ సత్తార్ భాష, నగర పాలక సంస్థ అన్ని విభాగాల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నెల్లూరులో

ఇళ్ల స్థలాలు కేటాయించండి

ప్రజాశక్తి-కందుకూరు: నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేలా ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిపిఐ కందుకూరు సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాల కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో భాగంగా నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు. దానిని వెంటనే అమలు చేయాలన్నారు. సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ పేదవారి ఇంటి కల నెరవేర్చుటకు సిపిఐ తరపున పోరాటం సాగిస్తున్నాని ఇల్లు లేని ప్రతి ఒక్కరూ కందుకూరు లోని కార్యాలయానికి రావాలన్నారు. . కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్, నాయకులు నత్తా రామారావు, ఉప్పుటూరి మాధవరావు బొల్లోజుల బాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ట్రక్కింగ్ క్యాంపునకు శ్రీవివేకా విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 16వ తేదీ కొండవడు లో ప్రారంభం కానున్న ఆల్ ఇండియా ట్రక్కింగ్ క్యాంపునకు కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫోర్డ్ విధ్యాసంస్థల వారి శ్రీ వివేకా డిగ్రీ కాలేజ్ తరపున జడ శ్రావ్య ఎంపిక కావడం హర్షనీయమని విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు శుక్రవారం మీడియాకు తెలియజేశారు. ఆంధ్ర బెటాలియన్‌లో 9 కళాశాల నుంచి ఒక్క అమ్మాయి ఎంపికైంది.. ఆ ఒక్కరూ శ్రీ వివేక డిగ్రీ కాలేజీ విద్యార్థి కావడం గర్వకారణంగా ఉందని కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు లు ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.ఎన్‌సిసి నిర్వహణకు ఇస్తున్న ప్రోత్సాహం రైఫిల్ ఫైరింగ్, ట్రక్కింగ్, డ్రిల్, తదితర పలు రంగాలలో శ్రీ వివేక విద్యార్థులు రాణిస్తున్నారని ఎన్‌సిసి కోచ్ వేణుగోపాలరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాపు జెఎసి యూత్ అధ్యక్షునిగా 'సాకిరి'

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం కాపు జేఏసీ యూత్ అధ్యక్షునిగా సాకిరి.సాయిచందునాయుడును ఎంపిక చేసినట్లు కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సాకిరి సాయి చందు నాయుడు మాట్లాడుతూ పట్టణానికి చెందిన తనను ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. కాపు జాతి సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, కాపుల రాజ్యాధికారం కోసం వంగవీటి మోహనరంగా ఆశయాలకు అనుగుణంగా అందరిని సంఘటితం చేస్తూ ముందుకు సాగుతానన్నారు. ఈ అవకాశం కల్పించిన కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేంద్ర అసమర్ధతో సంక్షోభంలో వ్యవసాయ రంగం

వ్య.కా.సం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు విమర్శ

-ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ అసమర్ధ పాలనతో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడుతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం, నరుకూరు వాణిమహల్లో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై సదస్సు జరిగింది. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రస్తుతం వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని పేర్కొన్నారు. దేశానికి వెన్నెముక వంటి వాడైన రైతు పరిస్థితి నేడు అగమ్యగోచరంగా మారిందన్నారు. కేవలం వ్యవసాయంపై ఆధారపడే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని విమర్శించారు. రాష్ట్రంలోని పేదలకు నిలువ నీడ లేదని, ఇళ్ల స్థలాలు లేక పేదలు అల్లాడు తున్నారని తెలిపారు. వ్యవసాయంలో యంత్రాలు వచ్చి పనుల్లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కార్మికుల కోసం వామపక్షాల పోరాటంతో యుపిఎ వన్ గవర్నమెంట్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టాన్ని ప్రస్తుతం ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం ఉపాధి హామీకి కేవలం 83 వేల కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ చట్టానికి దేశమంతా అమలు చేయడానికి సరిపడా నిధులు కేటాయించి 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో కీలకంగా ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 1, 2,3 తేదీలలో నెల్లూరులో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం తోటపల్లి గూడూరు మండల కార్యదర్శి పచ్చ మధు, సీనియర్ నాయకులు కాల్తీ రెడ్డి రమణమ్మ, సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సిఐటియు జిల్లా నాయకులు గోనె దయాకర్, మారుబోయిన రాజా, సిపిఎం సీనియర్ నాయకులు వేగూరు వెంకయ్య, బండి శౌరి, ఉంద్రాల శ్రీనివాసులు, మండల కమిటీ సభ్యులు రాధయ్య, కొండయ్య, ఆటో కార్మిక సంఘం నాయకులు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

కంప చెట్లను తొలగించండి..

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: రామాయపట్నం పోర్టు ఎంట్రన్స్‌లో ఉన్న పైలాన్ దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో పార్క్ ఉండాల్సి ఉండగా జంగిల్ తో నిండి ఉంది. వెంటనే జంగిల్ ను క్లియర్ చేసి ఆహ్లాదకరమైన వాతా వరణాన్ని కలిగించాలి.ఈ ఉద్దేశంతో అక్కడ పార్కును డెవలప్ చేసే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ సర్పంచ్ చేపల రమణయ్య, రామాయపట్నం పోర్టు ఇంజినీరింగ్ అధికారుల తో కలిసి పార్కును అభివృద్ధి చేయాలి. అదేవిధంగా పోర్టు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతర పర్యవేక్షణలో ఉండేలా చర్యలు చేపట్టాలని మాట్లాడారు.అదేవిధంగా ఆవులవారిపాలెం, మొండివారిపాలెం గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారులు లబ్ధి పొందే విధంగా వేజ్ సీకర్స్ కు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా ఉన్న గ్రామకాపు ఆవుల శీను తో మాట్లాడి జాబ్ కార్డులో లేని వారందరినీ దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలి. ఉపాధి పనులకు జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు వచ్చే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానికులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్, మేట్ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ ఎపిఒ షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలకు ముస్తాబు..


గ్రౌండ్‌ను బాగు చేస్తున్న ట్రాక్టర్

ప్రజాశక్తి-లింగసముద్రం : పల్లెలన్నీ సంక్రాంతి సంబరాలకు సిద్ధమవు తున్నాయి. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురవడంతో పల్లె సీమల్లో రైతులు, వ్యవసాయ కూలీలు బిజీబిజీగా ఉన్నారు. మరో వైపు సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో పట్టణ,నగర ప్రాంతాలలో స్థిర నివాసం ఉంటున్న ప్రజలు గ్రామాలకు ముందుగానే రావడం జరుగుతోంది.తమ తమ గ్రామాలకు సంక్రాంతి కళను తెచ్చేందుకు ఎవరికి వారు స్థానిక పరిస్థితుల నేపథ్యంలో సంక్రాంతి సంబరాలకు తమ గ్రామాలను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీలోని బలిజపాలెం గ్రామం సంక్రాంతి సంబరాలకు సిద్ధం అవుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం బలిజపాలెం గ్రామంలో శ్రీమతి అండ్ శ్రీ మైల చెన్నయ్య, కాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు మైల కేశవరావు (న్యాయవాది), మైల వెన్నెకేశవ ప్రసాద్ (వ్యాపారవేత్త) ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ పోటీలు 11నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు.మొదటి బహుమతిగా రూ.10,116, రెండో బహుమతిగా రూ.7,116, మూడో బహుమతిగా రూ.5,116ను ప్రైజ్‌మనీగా అందిస్తున్నారు. పోటీలలో ప్రవేశం కోసం 200 రూపాయలను ఎంట్రీ ఫీజుగా నిర్ణయించారు.అంతే కాకుండా బలిజపాలెం గ్రామానికి చెందిన శ్రీమతి అండ్ శ్రీ ఉడవా వెంకయ్య - పుల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుల సభ్యుల ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోటీలలో విజేతలైన వారికి ప్రథమ బహుమతిగా రూ.10,116, రెండో బహుమతిగా రూ.7,116, మూడో బహుమతిగా రూ.5,116ను అందజేస్తున్నారు. ఈ పోటీలను బలిజపాలెం సమీపంలో ఈ నెల 12,13వ తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలకు స్పెషల్ హ్యాంపర్ బహుమతులను శ్రీ బాలాజీ మహీంద్ర ట్రాక్టర్స్, ఒంగోలు వారిచే అందించ బడును.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు భోజన సదుపాయాన్ని కూడా బహుమతి ప్రదాతలు ఏర్పాటు చేశారు.గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటి చైర్మన్ మాటూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువతీయువకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఈ నెల 13వ తేదీన భోగి రోజున కల్చరల్ ప్రోగ్రాం,14వ తేదీన సంక్రాంతి సందర్భంగా చిన్నారులచే డ్యాన్స్, బేబీ డ్యాన్స్ కార్యక్రమం, 15వ తేదీన కనుమ సందర్భంగా పాట కచ్చేరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనే ఉత్సాహవంతులు, క్రీడాకారులు, మహిళలు పూర్తి వివరాల కోసం బింకం చెంచు రత్నం, నెంబర్ 7075601464ను సంప్రదించాలని గ్రామస్తులు తెలిపారు.

జంతుహింసను నివారించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారు కె.అనిల్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జంతు హింస నివారణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, బెట్టింగులు జరగకుండా చూడాలని ఈ సూచనలు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, అన్నిశాఖల సిబ్బందులు తప్పక పాటించాలన్నారు. జనావాసంలో కోడి పందేలు, బెట్టింగులు నిర్వహించకుండా పోలీసు శాఖ, సచివాలయ సిబ్బంది కఠినంగా వ్యవహరించాలని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నేడు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-కావలి : మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక కచ్చేరిమిట్టలోని 20వ వార్డు సచివాలయం వీధిలో శనివారం సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయని సంస్థ అధ్యక్షులు దాయపాటి వీరేంద్ర కార్యక్రమ నిర్వాహకులు గణపతిశాబా మారుతీరామారావు, ఎం.ఎ.రవికుమార్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సంబరాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు, వివిధ రకాల ఫన్నీగేమ్స్, మరెన్నో ఆటలు, పాటలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, పిల్లలందరూ పాల్గొని ఆహ్లాదకరమైన పండుగ వాతావరణాన్ని ఆస్వాదించి, పోటీల్లో బహుమతులు గెలుచుకోవాలని, ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు తీసుకోని, ఈ సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-కావలి : శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధిలో మహిళా లోకానికి అండగా నిలవడంలో ప్రతి సేవాసంస్థ చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి పేర్కొన్నారు. మైనేని రవికుమార్ సహకారంతో శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంకు ఆఫ్ ఇండియా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజ సింగ్ మహిళా భద్రతకు సాయి సేవా సంస్థ సహకారంతో సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ మాధవి ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాక ఉచితంగా మిషన్లు ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు.శ్రీ సాయి ట్రస్ట్ మాధవి మాట్లాడుతూ తమ ఈ కార్యక్రమాలన్నింటినీ స్పాన్సర్ల సహకారంతో గత ఆరు సంవత్సరాలుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సాయి ట్రస్ట్ ప్రతినిధులు అళహరి పద్మావతి, కరిష్మా, రావూరి వెంకట్రావు, బి.సి. భవన్ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్, కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-మర్రిపాడు : నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు వారు నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో నందవరం ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జి.వెంగమ్మ పెయింటింగ్ కాంపిటీషన్‌లో ద్వితీయస్థానం సాధించి ప్రైజ్‌మనీ ప్రశంసాపత్రాన్ని అందుకుంది. జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సాధించిన విద్యార్థినిని ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

అనుమసముద్రంలో 'పొలంబడి'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని అనుమసముద్రం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని టి.రజిని ఆధ్వర్యంలో మంచి వ్యవసాయ పద్ధతులపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ పాల్గొని వరిపైర్లు 45 రోజుల లోపు చీడపీడల వలన కొంత నష్టం జరిగినప్పటికీ, తిరిగి పునరుత్పత్తి జరిగి నష్టం జరగకుండా ఉండే అవకాశం ఉందని అందుకే రైతులకు అవగాహన నిమిత్తం వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎఇఒ వై.భాగ్యలక్ష్మి, విఎఎలు జి.రమ, కె.శ్రీహరి పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ భవన్‌లో మహిళా ఉద్యోగస్తులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. శుక్రవారం ఈ పోటీలను సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ప్రారంభించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణతలుగా అకౌంట్స్ ఆఫీసర్ విజిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీప్రసన్న, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ నాగమణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బాలచంద్ర, సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్, పరంధామయ్యలు వ్యవహరించారు. ఈ పోటీలలో మొత్తం 50 మంది పాల్గొన్నారు. ప్రముఖ డెంటల్ డాక్టర్ జి.దివ్యరెడ్డి ఎం.డి.ఎస్. (జి.కొండారెడ్డి సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్) విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బాలచంద్ర, శ్రీధర్, పరంధామయ్య, సోమశేఖర్ రెడ్డి,లక్ష్మీనారాయణ, సుధాకర్, శ్రీనివాసరావు అకౌంట్స్ ఆఫీసర్ విజిత, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్ర వారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆయన కుమార్తె సంహిత రెడ్డి, అల్లుడు బినీత్ రెడ్డితో కలిసి కావలి పట్టణం బృందావనం కాలనీలోని వెంకటేశ్వర స్వామిని, విష్ణాలయం వీధిలోని విష్ణు మూర్తిని, బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని ఆయన దర్శించుకున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కావలి శాసనసభ్యులు కుమార్తె సంహిత రెడ్డి, అల్లుడు బినీత్ రెడ్డితో కలిసి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, రాయి విజయ్‌యాదవ్, చిలకపాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, తులసీరామ్ యాదవ్, ఎస్ఐ బొజ్జ, ఆలయ ఇఒ రాధాకృష్ణ, ఆలయ అర్చకులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి ద్వార దర్శన వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆళ్ల కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

సోమశిల హైలెవెల్ కెనాల్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సోమశిల హైలెవెల్ కెనాల్‌ను త్వరగా పూర్తి చేయాలని ఎపి రైతుసంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూరు, అనంతసాగరం, ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు, వింజమూరు, తదితర మండలాల నుంచి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నాయకులు కార్యకర్తలు నేతాజీ క్లబ్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా నెల్లూరు జిల్లాలోని పలు సమస్యల పరిష్కారం కోసం పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా సోమశిల హైలెవెల్ కెనాల్‌ను నిర్మించి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గం ఆరు మండలాల వ్యవసాయ అభివృద్ధి కోసం, సాగునీరు అందించేందుకు 11యేళ్ల క్రితం ప్రారంభించి ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి కారణంగా పూర్తికాకుండా నిలిచిపోయిందని తెలిపారు. 58 గ్రామాలు 7 రిజర్వాయర్లను నిర్మిస్తే 90వేల ఎకరాలకు సాగునీటిని రెండున్నర లక్షల మంది ప్రజలకు తాగునీటిని అందించి ఫ్లోరైడ్ బాధ నుండి రక్షించేందుకు ఈ హైలెవెల్ కెనాల్ నిర్మాణం అత్యవసరం అన్నారు. అటువంటి ప్రాముఖ్యత కలిగిన సోమశిల హై లెవెల్ కెనాల్‌కు రాబోయే బడ్జెట్‌లో నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వంపై ఎంఎల్‌ఎలు ఒత్తిడి పెట్టాలన్నారు.

వెలుగొండ ప్రాజెక్టు నుంచి పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి సుమారు 85వేల ఎకరాలను సశ్యశ్యామలం చేసేందుకు ప్రతిపాదించిన పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. సోమశిల ఉత్తర కాలువ నిర్మాణం ఇంకా అసంపూర్తిగా ఉందన్నారు. ఈ కాలువ పనులకు నిధులు కేటాయించి జలదంకి, వింజమూరు, కొండాపురం మండలాలకు సాగునీటిని అందించే ప్రణాళిక తయారైనప్పటికీ నిధుల లేమితో పనులు చేపట్టలేదని తెలిపారు. జిల్లాలో ఈ ప్రాంతమంతా వ్యవసాయం మీదే ఆధారపడి జీవించే ప్రజానీకం అధికంగా ఉందన్నారు. ప్రణాళికలు తయారు చేయడం ఒక భాగమని, అందుకు తగిన విధంగా నిధులు కేటాయించి పనులను చేయిస్తూ ప్రజలకు అందుబాటులోకి తేవడం వల్ల మాత్రమే అభివద్ధి సాధ్యమన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ జాతాను నిర్వహించి ప్రజలను సమీకరించి సదస్సులు నిర్వహించాలని తీర్మానించారు. 23వ తేదీన ఉదయగిరి పట్టణంలో పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆధ్వర్యంలో రైతుసదస్సు నిర్వహించి వెలుగొండ ప్రాజెక్టు పూర్వాపరాలను చర్చించాలని తీర్మానించారు. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల అనంతరం సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను ఈ 6 మండలాల నుంచి ప్రజలను సమీకరించి రైతుసదస్సు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశానికి ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, జిల్లా కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు కృష్ణప్రసాద్, జిల్లా రైతుసంఘం సహాయ కార్యదర్శి, ఉదయగిరి ప్రాంత రైతు నాయకుడు కాకు వెంకటయ్య, వింజమూరు రైతుసంఘం నాయకుడు బయన్న, అనంత సాగరం రైతు నాయకులు గాడి సుధాకర్, హరి, ప్రముఖ న్యాయవాది, సంయుక్త కిసాన్ మోర్చా ఆత్మకూరు ప్రాంత కన్వీనర్ కెవి శేషారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

షేక్.రిజ్వాన్‌ను అభినందిస్తున్న దృశ్యం

షేక్.రిజ్వాన్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి

స్థానిక పి.బి.ఆర్. విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న షేక్.రిజ్వాన్‌కు ఎస్.ఆర్.ఎం.యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ షేక్.రిజ్వాన్ "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ కంపాక్ట్ ప్లేనార్ యాంటీనాస్ ఫర్ రెటినల్ ప్రోత్సీస్ అండ్ బోన్ హీలింగ్ అప్లికేషన్స్" అనే అంశంపై ప్రొఫెసర్ కె.వి.ఫణికుమార్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు డాక్టర్ వి.వంశీకృష్ణ (సైంటిస్ట్ - ఎఫ్. ఇస్రో. బెంగళూరు), డాక్టర్ సి.అన్నాదురై (అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ఎన్. యూనివర్సిటీ) ద్రువీకరించి షేక్.రిజ్వాన్‌కు డాక్టరేట్ అందజేశారు. పి.బి.ఆర్. విట్స్ చైర్మన్ డొడ్డ విద్యాధరకుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శేషయ్య, హెచ్ఒడి డాక్టర్ ప్రవలరెడ్డి, అధ్యాపకులు, తదితరులు రిజ్వాన్‌ను ఘనంగా అభినందించారు.

కుమారుడి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి

రోడ్డు ప్రమాదంలో బాలుడు దుర్మరణం

- దిక్కుతోచని స్థితిలో విలపిస్తున్న తల్లి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

బైక్‌ను ట్రాక్టర్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన ఘటన శుక్రవారం ఆత్మకూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. మండలంలోని అప్పారావుపాలెం తూర్పు ఎస్సీ కాలనీకి చెందిన ఉదయగిరి శీనయ్య - సంపూర్ణమ్మ దంపతులకు జస్వంత్ (15) ఒక్కడే కుమారుడు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం తన స్నేహితునితో కలిసి కొత్తపల్లిలోని రేషన్‌షాపునకు బయల్దేరాడు. ముందు వెళ్తున్న ఇసుక ట్రాక్టర్‌ను అధిగమించే క్రమంలో వీరి బైక్‌కు ఎదురుగా మరో బైక్ వచ్చింది. రెండు బైకుల హ్యాండిల్స్ తగిలి అదుపుతప్పి బైక్ నడుపుతున్న జస్వంత్ ట్రాక్టర్ వైపు పడ్డాడు. దాంతో జస్వంత్ తలపై ట్రాక్టర్ టైర్ ఎక్కి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని స్నేహితుడు మరోవైపు పడడంతో సురక్షితంగా బయటపడ్డాడు. దాంతో దిక్కుతోచని స్థితిలో మృతిని తల్లి సంపూర్ణ విలపిస్తోంది. ప్రమాద స్థలాన్ని ఆత్మకూరు ఎస్‌ఐ సాయిప్రసాద్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతిడి తండ్రి శీనయ్య అంతకు ముందే అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటినుంచి కుమారుడు జస్వంత్‌పైనే తల్లి సంపూర్ణ ఆశలు పెట్టుకుంది. తాను వ్యవసాయ పనులకు వెళ్లి కుటుంబ బాధ్యతలు నెట్టుకొస్తుంది. ఈ సంఘటన ఆమె ఆశలను ఆవిరయ్యేలా చేసింది.

తిరుపతి సంఘటన పునరావృతం కానివ్వం

- జగన్ రాజకీయాలు చేస్తున్నారు
- మంత్రి ఆనం విమర్శలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

తిరుపతిలో జరిగిన సంఘటన మరోసారి పునరావృతం కానివ్వమని అందుకు సంబంధించి గట్టి చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సిఎం ఉండగానే వచ్చి హంగామా సృష్టించారన్నారు. జగన్‌రెడ్డి ముందు వైసిపి నేతలు బాధితులకు కవర్ ఇచ్చి చంద్రబాబు నాయుడును విమర్శించాలని పోత్సహించారన్నారు. ఇది రికార్డుగా ఉంటున్నారు. తెలుగు దేశంపై, చంద్రబాబు నాయుడుపై వ్యతిరేకంగా చెప్పండని క్షతగాత్రులకు కవర్లు ఇచ్చారు...దీనికి వైసిపి నేతలు సిగ్గు అనిపించడం లేదా అని అన్నారు. వైసిపి దుష్ట చతుష్టయంలో ఒక సభ్యులు ఈ పనిచేశారన్నారు. ...ఇంకా ఆ దుష్టచతుష్టయాన్ని పెట్టుకుని జగన్ ఇంకా ఊరేగుతున్నారని విమర్శించారు. ఏం జీవితాలయ్యా మీవి అన్నారు. ఓ వైపు చనిపోయిన వాళ్లు, మరో వైపు క్షతగాత్రులు ఉంటే దేశాల మధ్య పేలాలు వేరుకుంటు న్నారన్నారు. జగన్ తిరుమల నెయ్యి గురించి మాట్లాడుతున్నారని, దానిని బయటపెట్టింది తమ ప్రభుత్వమేనన్నారు. భవిష్యత్తులో తిరుపతి తరహా ఘటనలు జరగకుండా టిటిడి, దేవాదాయశాఖ, జిల్లా యంత్రాంగం ఉమ్మడి ప్రణాళికతో పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుపతిలో ముక్కోటి ద్వార దర్శన ఏర్పాట్లలో భాగంగా టోకెన్ల కేటాయింపు క్యూలైన్ వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు దుర్మరణం చెందడం దేశ ప్రధాని మొదలు అందరిని కలచివేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బాధిత కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. ముక్కోటి ద్వారదర్శన అందుకు ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధితులకు అండగా నిలిచేందుకు తనను, హోంమంత్రి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ప్రత్యేకంగా పంపి పరిస్థితులు చక్కదిద్దమని ఆదేశించారన్నారు. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఎం కారణాలు ఆరాతీసి బాధ్యులైన ఒక డిఎస్‌పి, ఒక సిఐ స్థాయి అధికారులను బదిలీ చేయాల, డిఎస్‌పి, టిటిడి డైరెక్టర్ స్థాయి అధికారిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఆ బాధితులను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు పరామర్శించి ఆ కుటుంబాలకు ధైర్యం కల్పించారు. క్షతగాత్రులను పరిశీలించిన వారు సత్వరం కోలుకునేలా మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించినట్లు చెప్పారు. తొక్కిసలాటలో 35మంది గాయపడగా, సుమారు ఒకటిన్నర గంట పాటు సిఎం చంద్రబాబు క్షతగాత్రులను పరిశీలించి వారి ఆరోగ్యపరిస్థితి, యోగక్షేమాలు తెలుసుకుని పరామర్శించినట్లు చెప్పారు. దుర్మరణం చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.25 లక్షలు, తీవ్రగాయాలైన వారికి రూ.5 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.2 లక్షల చొప్పున ప్రభుత్వ సాయంగా అందించినట్లు చెప్పారు. ఆరు మృతదేహాలకు పోస్టుమార్టం జరిపించి వారి స్వస్థలాలకు పంపినట్లు చెప్పారు. వీరిలో నలుగురు మన రాష్ట్రానికి చెందినవారు కాగా ఒకరు కేరళ, మరొకరు తమిళనాడు రాష్ట్రానికి చెందినవారుగా మంత్రి చెప్పారు. తిరుపతి విష్ణునివాసం వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్ వద్ద షుగర్ లెవల్స్ తగ్గి ఓ మహిళ కళ్లు తిరిగి పడిపోవడంతో ఆమెను బయటకు తీసుకువెళ్లే క్రమంలో టోకెన్లు ఇస్తున్నారని భావించిన భక్తులు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగిందన్నారు. ఆ మహిళను బయటకు తీసుకెళ్లే క్రమంలో ఒకవైపు తెరవాల్సిన గేటు..మరోవైపునకు తెరవడంతో ఈ తొక్కిసలాట జరిగిందన్నారు. తిరుపతిలో తొమ్మిది కేంద్రాల్లో 90 కౌంటర్లు ద్వారదర్శన టోకెన్ల కేటాయింపు కోసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

గుర్తుతెలియని ఓ వృద్ధురాలి మృతదేహం లభ్యమైన ఘటన బుచ్చిరెడ్డిపాలెం పట్టణం కనిగిరిపాలెం సమీపంలోని లారీ కాటా ఎదురుగా ఉన్న డొంకలో శుక్రవారం వెలుగు చూసింది. ఎస్‌ఐ సంతోష్‌రెడ్డి కథనం మేరకు.. డొంకలో మహిళా వృద్ధురాలు మృతదేహం పడి ఉన్న వైనాన్ని స్థానికులు గుర్తించి తమకు సమాచారం అందజేశారని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసుల రెడ్డితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నామన్నారు. అనంతరం వృద్ధురాలి మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించామని తెలిపారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని జమ్మవరం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని తెలియజేశారు.

రామానాయుడుపల్లిలో 'డ్రైడే - ఫ్రైడే'

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని రామానాయుడు పల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ, మర్రిపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ సందర్శించి డ్రైడే - ఫ్రైడే నిర్వహించారు. గ్రామాల్లో రోడ్లను పరిశీలించి మురుగు నీరు నిల్వలేకుండా, చెత్త లేకుండా చూసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్నందున దోమలు చేరి వ్యాదులు వ్యాప్తి చెందుతాయన్నారు. ఇళ్లల్లో, నీటి తొట్లల్లో నిల్వ ఉన్న నీటిని కింద దొర్లించాలని తెలిపారు. గ్రామంలోని మురుగు గుంతలు, డ్రైయినేజీ, కాలువల్లో ఎబౌట్‌స్ప్రే, ఆయిల్‌బాల్స్ వేశారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్‌ఇఒ కొండారెడ్డి, ఎంపిహెచ్‌ఎస్ జగన్, ఎంఎల్‌హెచ్ సింధు, ఎఎన్‌ఎం శైలజ, ఆరోగ్య కార్య కర్త పెంచలయ్య, ఆశాలు శుభరత్నమ్మ, ధనమ్మ ఉన్నారు.

న్యాయవాదులపై దాడులు అమానుషం

ప్రజాశక్తి-ఉదయగిరి

నిరసన తెలియజేస్తున్న లాయర్లు

రాష్ట్రంలో న్యాయవాదులపై పోలీసులు చేస్తున్న దాడులు అమానుషం అని జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గుంటూరు జిల్లా పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు బేతాళ ప్రకాష్‌రావుపై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రకాష్‌రావును గుంటూరుటౌన్ సి.ఐ, ఎస్.ఐ పోలీస్ సిబ్బంది తీవ్రంగా కొట్టి మానసికంగా హింసించారని తెలిపారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉన్న లాయర్లను పోలీసులు చులకనగా చూస్తూ పోలీస్ స్టేషన్లలో సివిల్‌కోర్టు వివాదాలను పరిష్కరిస్తూ లాయర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. న్యాయవాదులపై తీవ్రమైన దాడులు వారి హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. ఇప్పటికేన రాష్ట్ర ప్రభుత్వాలు తగిన భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తూ రాజ్యాంగబద్ధమైన సూచనలను పెడదారిన పట్టించడం సరికాదని రాజ్యాంగ విరుద్ధమైన కార్య కలాపాలు అరికట్టాలని వాపోయారు. పోలీసులు న్యాయవాదులకు సరైన గౌరవం ఇచ్చి ఒకరినొకరు సహకరించుకోవాలని కోరారు. ముందుగా లాయర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉదయగిరి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సుధాకరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ కె.జమీర్ భాషా, జనరల్ సెక్రటరీ తిరుపతయ్య, సెక్రెటరీ నాగార్జున ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అశోక్, మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామారావు, బార్‌సభ్యులు కె.ప్రభుదాస్, శోభాన్ భాషా, మహేంద్ర బాబు, మస్తాన్, సుజాత పాల్గొన్నారు.

పేరెంట్స్‌ను వేధిస్తే కేసులు పెడతాం..

ప్రజాశక్తి-కావలి

తల్లిదండ్రులను వేధిస్తే కుమారులు, కుమార్తెలపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు పెడుతామని ఆర్‌డిఒ పేర్కొన్నారు. శుక్రవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల తల్లిదండ్రుల ఆస్తులను రాయించుకొని, వారిని గాలికి వదిలివేసి, ఆలనాపాలన చూడకుండా వేధించే కుమారులు, కుమార్తెలపై 2007 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ హెచ్చరించారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో అల్లూరు నివాసి, ఈగలపాటి చెంచమ్మను కుమారులు వేధిస్తుండటంతో వివరాలను ఆర్‌డిఒకు తెలియజేశారు. ఆర్‌డిఒకు ఫిర్యాదు చేయడంతో ఆర్‌డిఒ అలాంటి కుమారులు, కుమార్తెలపై సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ఆస్తులు రాయించుకొన్నా, వాటిని వెంటనే రద్దు చేస్తామని ఆర్‌డిఒ అన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒతో ఎస్.మల్లి మాట్లాడుతూ 5సంవత్సరాల నుండి తల్లిదండ్రులను గాలికి వదిలి వేయడం వల్ల రైల్వేస్టేషన్‌లు, బస్‌స్టేషన్‌ల వద్ద యాచిస్తున్నారని, ఈ విధంగా తల్లిదండ్రులను గాలికి వదిలివేసి, ఆస్తులను రాయించుకొన్నవారిపై కఠినంగా వ్యవహరించాలని ఆర్‌డిఓ దృష్టికి తీసుకొని వచ్చారు. కావలి డివిజన్‌లో ప్రభుత్వం తరఫున రెండు వృద్ధాశ్రమలు ఏర్పాటు చేయాలని ఒకటి పట్టణంలో, మరొకటి గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. చెంచమ్మ కుమారులు, కుమార్తెలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌డిఒను కలిసి వృద్ధుల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఈగలపాటి చెంచమ్మతో పాటు జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, ఎ.రత్నం పాల్గొన్నారు. ఆమెను చిత్రహింసలు పెట్టేవారిపై బ్యైండోవర్ కేసులు పెడుతామన్నారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

రెవెన్యూ వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి పన్ను వసూళ్లను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక 7వ డివిజన్ నందు అరుణాచలం వారి వీధి, రైతు బజార్, జయప్రకాశ్ వీధి సచివాలయాల పరిధిలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో అనధికారికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ మాల్యాద్రి, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. చైతన్య, పట్టణ ప్రణాళిక విభాగఅధికారులు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయాలి

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మార్చిలోగా నూరుశాతం ఇంటి పన్నులు, కొళాయి పన్నులు వసూలు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్-1 యాప్ ఆన్‌లైన్‌లో నమోదు వివరాలను స్వయంగా పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఎంపిడిఒ కార్యాలయంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ నెల్లూరు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, ఎఒ శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి డేవిడ్ ఎపి పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్-6 డిజిటల్ అసిస్టెంట్ అసిసోయేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బందితో పాటు డిజిటల్ అసిస్టెంట్లు వేణు, ముజాఫర్, వినయ్, వినయ్ క్రాంత్, శ్రీధర్, రాజేష్, కవిత, షబీనా, నందద కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : బిసి ఐక్యత భవన్ కార్యాలయంలో విజ్ఞాన దినపత్రిక క్యాలెండర్‌ను శుక్రవారం బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ రావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉరిటి గోవిందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అద్దంకి ప్రభాకరరావు, ఉరిటిగోవిందు మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని వీటికి అన్ని వర్గాల మద్దతు ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని అందరూ సహరించాలన్నారు. కార్యక్రమంలో పత్రికా విలేకరులు శ్రీనిక్, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు ఖాదర్ భాషా, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, గౌరవాధ్యక్షుడు ఉరిటి గోవిందు, టిడిపి సీనియర్ నాయకులు శివరామయ్య, భాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి స్కూల్లో సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మున్సిపల్ పరిధిలోని ప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, తెలుగింటి సాంస్కృతి, సంప్రదాయాలను వివరించారు. సంక్రాంతి పర్వదినం నిర్వహించే పొంగళ్ళు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసు, జగం దేవర, సోదెమ్మల వేషధారణలతో పిల్లలను అలరించారు. షధిక సంఖ్యలో విద్యార్థులు పంచెకట్టు, వివిధ వస్త్రదారణలతో వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసి భోగి మంటలు వేశారు. అనంతరం సంక్రాంతి పాటలు, నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.రామమోహన్ రెడ్డి, డైరెక్టర్ అమరావతి పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని పిఆర్ఆర్అండ్‌విఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు అందమైన రంగవల్లీముగ్గులు భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరానికి తెలియజేసే దానికి అన్నారు. విద్యార్థులు భోగి మంటలు వేసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ ప్యాట్రన్ సభ్యత్వం స్వీకరణ

ప్రజాశక్తి-కావలి : కావలి రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు, టివిఎస్ షోరూమ్, నయరాపెట్రోల్ బంక్ నిర్వాహకులు చెన్నంశెట్టి దినేష్ రెడ్‌క్రాస్ జీవితపోషక (ప్యాట్రన్) సభ్యత్వం స్వీకరించారు. శుక్రవారం ఆర్‌డిఒ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.సన్నీ వంశీకృష్ణకు జీవిత పోషక సభ్యత్వ రుసుము రూ.25వేలు చెక్ అందించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్, దినేష్‌ను ఆర్‌డిఒకు పరిచయం చేస్తూ, దినేష్ విద్యార్థిగా ఉన్నప్పుడు రెండుసార్లు తమిళనాడు రాష్ట్ర కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌గా గెలుపొందాలని, రోటరీ క్లబ్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు కావలిలో డయాలిసిస్ సెంటర్ నెలకొల్పారని తెలిపారు. ముందుగా రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఆర్‌డిఒను సత్కరించి, నూతన సంవత్సర, ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం నూతనంగా రోటరీ క్లబ్ సహకారంతో చేపట్టే సేవా ప్రాజెక్టుల గురించి వివరించారు. డాక్టర్ రవికుమార్‌తో పాటు, చైర్మన్ డి.రవిప్రకాష్, కె.హరినారపరెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, బిఎస్ ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

Before the Hon'ble VII Additional Family Court at Chennai
O.S.No.208 of 2024

Mrs.Khashiyah, D/o Md Ayyub Khan,
No.7/4, 1st Floor, Stringers Street, 2nd Lane, Periamet, Chennai – 600 003.
... **Plaintiff**

Vs.

Mr.Nayab Jani Syed,
S/o Mohammed Gouse Syed,
3rd Mile Center, Navalakula Gardens,
Nellore - 524 002.
also residing at
Building No.3348, Additional number: 6501, Dhahran Al Janub Street, Al Wizarat Dist, Riyadh, Saudi Arabia – 12626.
... **Defendant**

To,
Mr.Nayab Jani Syed,
S/o Mohammed Gouse Syed,
3rd Mile Center, Navalakula Gardens,
Nellore - 524 002.

Sir,

Please take notice that the above matter came up before the Hon'ble VII Additional Family Court at Chennai on 04.01.2025. The Hon'ble VII Additional Family Court at Chennai has ordered us to take notice upon the above of you through paper publication returnable by 14.02.2025. Therefore, the said matter is posted on 14.02.2025. Kindly make arrangements to appear in person in the said O.S.No.208 of 2024 before Hon'ble VII Additional Family Court at Chennai on 14.02.2025 at 10.30 A.M. the failing which the matter will be decided in your absence on merits.

Khashiyah,
Plaintiff, Party In Person.